గోలకొండ పత్రిక

Regd. 1926 101967 సంపాదకులు ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ Regd. No. H. 93

సంవత్సరం 9 సంచిక 195 హైదరాబాదు సోమవారం 1-8-1966 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రూ. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
నెలకు	2-50
విదేశాలకు అయితే	10-00

మూడు నెలల లోపున చందా పంపరాదు.

ప్రదేశ్ కాంగ్రెస్ ఎలక్షన్ కమిటీకి అర్హులైన ఎన్నికలు

సాధిగాలే జరుగుతుందని శ్రీ తిమ్మారెడ్డి విశ్వాసం

హైదరాబాద్, జులై 31

ఆగస్టు 18 న ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల కమిటీకి జరిగే ఎన్నికలు సాధిగానే జరగగలవని విశ్వసిస్తున్నట్లు ఎ. ఐ. సి. సి అధ్యక్షులు శ్రీ వి. తిమ్మారెడ్డి ఇక్కడ విలేకరులకు చెప్పారు.

కాంగ్రెసులోని వివిధ వర్గాలు కలిసి పనిచేస్తే రాబోయే అవసరమే ఉంటుందని ఆశ ప్రకటించారు మిత్రులు.

హైద్రాబాద్ నగరపు మురుగు నీటి పారుదల స్కీములు

సభ్యుల నెన్నుకొనుటలో ఓటర్ల శ్రద్ధ

ప్రజాస్వామిక విజయానికి అవసరమని లోకసభ స్పీకర్ సర్దార్ హుకుంసింగ్ సూచన

న్యూఢిల్లీ, జులై 31

భారతదేశంలో ప్రజాస్వామికం ఎలా ఉన్నదీ వివరిస్తూ పస్తే విప్లవం కూడా రావచ్చని, లోకసభ స్పీకర్ సర్దార్ హుకుం సింగ్ అన్నారు.

ఈరుధ్య పార్లమెంటు సమావేశములో జరిగిన సంఘటనలు దృష్టిలో పెట్టుకుని వీరిమాటలు తెప్పినట్లు కాని స్తున్నారు.

దేశంలో అభివృద్ధి కి రోధకశక్తులు తలయెత్తుతున్నాయని, కనుక ప్రజాస్వామికం చక్కగా పని చేసే మార్గాలు వెతకాలని శ్రీ హుకుంసింగ్ అన్నారు.

అఖిలభారత ఓటర్ల కాన్ఫరెన్సు ఏర్పాటుచేస్తున్న ప్రసంగాలపు లోక సభ స్పీకర్ ప్రారంభోత్సవం జరిపారు. ఈసందర్భంలో ప్రసంగిస్తూ, ఒక రాష్ట్రంలోని శాసనసభ్యులు కొందరు శాసనసభతో ఓటు కనిపించుటకు డబ్బు తీసుకొన్నారని తెలిసిందట్రాడు. డబ్బు ఖర్చుపెట్టగలిగితే మంత్రి ఖుఖ్యమంత్రి అయ్యే అవకాశంకూడా ఉన్నదని శ్రీ హుకుంసింగ్ అన్నారు

ఇతర దేశాలలో పార్టీ ఫిరాయింపుల వృద్ధి జరిగి, అస్థిరంగా పరిస్థితి సాధించి ఆత్మరక్షణ సంఖ్యాబలైన పౌరులు విద్యావంతులైన తర్వాత, ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుందని భారత దేశంలో మాత్రం ఇందుకుపూర్తి భిన్నమైనదని జరిగిందని శ్రీ హుకుంసింగ్ చెప్పారు.

ఓటర్లు తమ ఓట్లను వర్తమానయోగం చేసుకోవటం చూడాల్సివుంది. శాసన సభలకూ, పార్లమెంటుకూ సభ్యులను ఎన్నుకొనుటలో ఓటరు ప్రవర్తించే అసక్తి నిబట్టి ప్రజాస్వామికపు విజయం అధారపడివుంటుందని లోకసభస్పీకర్ శ్రీ సింగ్ అన్నారు.

పాకిస్తాన్‌కు 50 అమెరికన్ ఫైటర్ విమానాలు

ఎలాచేరాయో కనుక్కోడానికి అమెరికా దర్యాప్తు

వాషింగ్టన్, జులై 31

ఇటీవల పాకిస్తాన్ అసాధారణమైన అంతర్జాతీయ అయుధ వ్యాపారంలో 50 అమెరికన్ ఫైటర్ విమానాలను కొనడమాట ఎంతవరకు వాస్తవమో కనుక్కోడానికి అమెరికా ప్రభుత్వం తన దౌత్య ఇతర వర్గాల ద్వారా ప్రయత్నిస్తున్నది.

ఈ వ్యాపారంతో సంబంధమున్న ఇతర దేశాలు కన్నవి, జర్మనీ, ఈరాన్ తో పాటు మరికొన్ని దేశాలు.

అమెరికాలో తయారైన పాటన్ టాంకులు కొనడానికి ఆమ్మబడగా అవి పాత మోడల్ కిక్కడి నుండి ఈ రాష్ట్రాలకు పాకిస్తాన్‌కు చేరినట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్‌కు వివిధ దేశాల విమానాలు

ఢాకా, జులై 31

థాయిలాండ్ పాకిస్తాన్‌కు 10 వేల టన్నుల బియ్యం సరఫరా చేస్తున్నదని పాక్ వ్యవసాయమంత్రి షమ్సుద్ దోహా వెల్లడించారు.

థాయిలాండ్ తోనవో జ్యాకూడా మరో 20 వేల టన్నుల బియ్యం పాకిస్తానుకు ఇస్తున్నట్లు తెలుస్తున్నది.

ఇక కమ్యూనిస్టుదేశాలు కూడా పాకిస్తాన్‌కు వర్షే నెలమంది ఒక లక్ష టన్నుల బియ్యం సరఫరా చేయనున్నది.

వియత్నాంకు చైనా సహాయం

చేయుటకు అన్ని ఏర్పాట్లు చేసిన చైనా ప్రధాని ప్రకటన

టోక్యో, జులై 31

అమెరికాకు వ్యతిరేకంగా పోరాడుతున్న వియత్నాం ప్రజలకు సహాయం చేయుటకు కావలసిన ఏర్పాట్లను తైవాపూర్తి చేసినదని ప్రధాని చౌ-ఎన్-లై ప్రకటించారు.

ఇచ్చట జరుగుతున్న ఆఫ్రో-ఆసియన్ వ్యతిరేక వర్గకు పంపిన సందేశములో ఆవిషయాన్ని చైనా ప్రధాని పేర్కొన్నారు

ఈ సమావేశానికి 21 దేశాల నుండి 156 మంది ప్రతినిధులు వచ్చారు

నిస్సైనిక ప్రాంతంపై అమెరికన్ బాంబింగ్

సైగాన్, జులై 31

ఉత్తర దక్షిణ వియత్నాంలను వేరు చేస్తున్న నిస్సైనిక ప్రాంతంపై నేడు మొదటి సారిగా అమెరికన్ విమానాలు బాంబులు జరిపినట్లు అమెరికన్ ప్రతినిధి ఒకరు వెల్లడించారు

ఉత్తర వియత్నాంను దక్షిణ వియత్నాంలోకి దొంగచాటుగా తొడుతున్న ఉత్తర వియత్నాం సైనికులను అటకాయించడానికి ఈ బాంబులు వేయడం జరిగినదని ఆ ప్రతినిధి వివరించారు.

అమలుకై ఎల్. ఐ. సి. నుండి రు. 40 లక్షల ఋణము

మురుగునీరు వినియోగపు పైలెట్ ప్లాంటు ప్రారంభోత్సవములో మున్సిపల్ కమిషనర్ వెల్లడి

హైదరాబాద్, జులై 31

హైదరాబాదు — సికింద్రాబాదు నగరాలలో మురుగునీటి పారుదల సౌకర్యాలను అభివృద్ధి పరచేందుకు లైఫ్ ఇన్స్యూరెన్సు కార్పొరేషన్ నుండి నగర కార్పొరేషన్ రు. 40 లక్షల ఋణాన్ని తీసుకుంటున్నట్టు మున్సిపల్ కమిషనర్ శ్రీ అజిత్ సింగ్ నేడు వెల్లడి చేశారు.

మురుగునీరునుండి ఇంధన వాయువును తయారుచేసే పైలెట్ ప్లాంటు ప్రారంభోత్సవ సందర్భంగా వీరు ఈ సమాచారాన్ని ప్రకటించారు. దీనిని మున్సిపల్ కార్పొరేషన్ పబ్లిక్ హెల్తు ఇంజనీరింగు రీసర్చి ఇన్‌స్టిట్యూట్ ఈప్లాంటును ఏర్పాటు చేసింది. దీని ద్వారా గృహోపయోగానికి ఇంధనవాయువు సరఫరా ఫాస్ఫోరిక్ ఆసిడ్ పొటాష్ తయారుచేయడమే కాక మురుగునీటినుండి నాల్గువేల ఎకరాల భూమి సేద్యానికై నీరివ్వబడుతుంది.

ఎల్. ఐ. సి. నుండి ఋణం వెలిరోజుల్లోగా మంజూరు కాగలదని శ్రీ అజిత్ సింగ్ తెలిపారు.

ఇట వగరాలలో వివిధ మురుగు కాలువల పథకాలు అమలులోకి రాగల వన్నారు. మురుగునీటిని ఇతర ప్రయోజనాలకు మార్చే ఈ కార్యక్రమము వల్ల కార్పొరేషన్‌కు అదనముగా ఆదాయము లభించగలదని కమిషనర్ తెలిపారు.

స్థానిక పరిపాలనాశాఖ కార్యదర్శి కె. బి. లాల్ ఈ పైలెట్ ప్లాంటును పర్యవేక్షణతో మురుగు నీరును వినియోగంలోకి తేవడంలో ప్రోత్సహించటం ప్రారంభమవుతున్నదన్నారు.

డిప్యూటీ మేయర్ రహమతుల్లా పౌర సౌకర్యాల అభివృద్ధి పరచటానికి కమిషనర్ కనబరుస్తున్న శ్రద్ధను అభినందించారు. వీరి శ్రద్ధాసక్తుల వల్ల హైదరాబాద్ నగర అదర్శ నగరముగా తయారు కాగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

పైలట్ పబ్లిక్ హెల్తు ఇంజనీరింగ్ రీసర్చి ఇన్‌స్టిట్యూటు నాగపూర్ డయరెక్టర్ ఆర్. ఎస్. మెహతా ఈ సందర్భంగా ప్రసంగించారు. పైలెట్ ప్లాంటు పనిచేసే విధానాన్ని వివరించారు

కామరాజ్, ప్రధాని ఇందిర సోవియట్ పర్యటనలు

సాంప్రదాయక స్నేహాన్ని బలపరుస్తున్నాయని ప్రావ్దా వ్యాఖ్య

మాస్కో, జులై 31

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ సోవియట్ యూనియన్ సందర్శన ప్రపంచ శాంతికి ఇండియా సోవియట్ స్నేహానికి దోహదకారి కాగలదని సోవియట్ మ్యూనిస్టుపార్టీ పత్రిక ప్రావ్దా ఒక వ్యాసంలో పేర్కొన్నది.

ప్రావ్దా శ్రీమతి ఇందిరా గాంధి కామరాజ్ పర్యటనలను ప్రస్తావిస్తూ ఉభయ దేశాలమధ్యగల సాంప్రదాయమైన స్నేహపూర్వక భావాలు విరాజిల్లవలె అలవడినాయని శాంతి సాధనకృషిలోను జాతర్జాతీయ ఉద్రిక్తతల సడలించడంలోను భారత-సోవియట్ స్నేహం ప్రాధాన్యాన్ని వహిస్తున్నదని ఈ పత్రిక వ్రాసింది ఆగ్నేయాసియాలో అమెరికన్ సామ్రాజ్యవాదులు దురాక్రమణ చర్యలు పెరుగుతున్నాయని ప్రావ్దా ఈ వ్యాసంలో మాదించింది.

అరువు విమానాలకంటే జోడెద్దుల బండి నయం

నాన్ ఫెర్రస్ లోహాలపై అన్వేషణ

డా॥ బి. ఆర్. నిరువాన్ పరిశీలక బృందం సిఫారసు

న్యూఢిల్లీ, జులై 31

కొత్త ఖనిజపు గనుల అన్వేషణపై దేశవ్యాప్తంగా సర్వే జరుపవలసి డా॥ బి. ఆర్. నిరువాన్ నాయకత్వంలో పర్యవేక్షణ జరిగినదని ఫెర్రస్ లోహాల పరిశీలక బృందం సిఫారసు చేసింది. డా. నిరువాన్ జమ్షెడ్‌పూర్‌లోని జాతీయ లోహశాస్త్ర ప్రయోగశాల డైరెక్టర్, ఈ బృందం మూడు సంవత్సరాలుగా దేశంలోని ఖనిజ సంపదను గూర్చి పరిశీలన జరిపింది. భారతదేశం బర్మా, ఆస్ట్రేలియా, మలేషియా, ఇండోనీషియా, ఇరాన్ ఇతర దేశాల నుండి సీసము, తుత్తునాగము లాగి, ఆంటిమని, టంగ్‌స్టన్, టిన్ ఇండియం, ముడి ఖనిజాల తెప్పించుకొనే ఏర్పాట్లను చేసుకోవాలని ఈ లోహాలగనులను మన దేశంలోకనుగొనే దుబారగు పరిశోధనలు జరిపించాలని ఈ బృందం కోరింది.

విదేశాలపై అతిగా ఆధారపడడం ప్రమాదం: రోదసి విజయం వెనుక అగ్రరాజ్యాల యుద్ధ కాంక్ష: డా. సి. వి. రామన్ హెచ్చరిక

ముంబాయి, జులై 31

స్వయం సమృద్ధిని సాధిస్తేతప్ప దేశానికి భద్రతలేదని నిన్న ఇక్కడ నోబుల్ బహుమతి గ్రహీత ప్రఖ్యాత శాస్త్రవేత్త డా. సి. వి. రామన్ హెచ్చరించారు.

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో డా రామన్ స్నాతకోత్సవ సమిస్తూ దేశం తన కాళ్ళపై నిలబడలేనప్పుడు సర్వ పురాతన యుగంలోకి వెళ్ళి జోడెద్దుల బండిపై ప్రయాణించే పద్ధతి వచ్చి, మనం స్వయంగా ఏమీ తయారుచేసుకోలేకపోవడం ఇదే తమమని చెప్పారు.

విదేశాలనుండి దిగుమతి అయిన ప్రతి వస్తువును మనం కళ్ళకు అద్దుకుంటున్నాం అక్కడినుండి వచ్చే దానిని మనం సమ్మతి పరిశీలించి చూసుకోకుండా మనదేశం పాశ్చాత్యదేశాల కంటే అధమమైన స్థితిలో వుండగలదని భావిస్తున్నాము. ఉదాహరణకు మనలో పెమ్పుపెరిగిపోయి స్వతం తలలోచనకు తిలోదకాలు ఇచ్చేస్తాము. దేశాభివృద్ధికి ఇదే మహాఆటంకముగా తయారైనది. విదేశాలనుండి అప్పు తెచ్చుకుంటున్నాము. సాంకేతిక నిపుణులను అరువు తీసుకొంటున్నాము. క్రమంగా మనం ఏమిటో మనమే నశింపజేస్తున్నాము. ఈ పద్ధతి అఖండ ప్రమాదమైనది. అపవు తెచ్చుకొన్న కాళ్ళపై నిలబడే దానికంటే మన విజ్ఞాన శాస్త్ర వర్ధతుల ద్వారా, మన సాంకేతిక సామర్థ్యాలతో క్రమము గతిగా ప్రగతి సాధించడం మంచిదని డా. రామన్ మాదించారు.

రోదసి విజయానికి మనిషి యుద్ధ కాంక్ష

ప్రజల కాంక్షలు

రోదసిలోకి మనిషిని పంపించాలని అగ్ర దేశాలు పడుతున్న తాపత్రయాన్ని డా. రామన్ విమర్శిస్తూ ఈ కాంక్షకు కారణం కేవలం కక్షి యుద్ధ కాంక్ష కాగలదని చెప్పారు.

చంద్రుడిపై ఏమున్నదో పరిశీలించడానికి మాకు ఖర్చు పంపుతున్నామని చెప్పడం కేవలం నటన, కోట్ల కొలది డాలర్లను వ్యయం చేసి రోదసి ప్రయోగాలు అరువుతున్నందుకు మాకు దిగుమతి వ్యవస్థలో కొత్తని అనిపించుకుంటున్నామని ఆయన తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

అరువుతో విజ్ఞాన శాస్త్రం ఈ విధంగా క్రమంగా వ్యక్తిగతం కొందరి దగ్గరుండడం తమకు ఆశ్చర్యంగా వుందని అయినా విజ్ఞాన శాస్త్రం పాటిస్తున్న ఈ భయంకరమైన అభివృద్ధికి అవధే మని డా. రామన్ అనగలిగిన కెలి బుల్నారు.

నాగపూర్ తిరుగుబాటు నాయకులతో సంప్రదింపులు

10, 11 తేదీలలో జరుపడానికి ప్రధాని అంగీకారము

న్యూఢిల్లీ, జులై 31

నాగా తిరుగుబాటు నాయకులతో అగస్టు 10, 11 తేదీలలో సంప్రదింపులు జరుపుటకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తమసుముఖత్వాన్ని వెల్లడి చేశారు.

నాగా తిరుగుబాటు నాయకులు ఈ తేదీలను ఆ గిరిజనులు కోహిమా నుండి వస్తున్న కార్యదర్శి మైతే ఈ తేదీలందు నాగా సమస్యపై సంప్రదింపులు జరుగగలవనడం తథ్యం.

ఇకపు శిఖరం ఆగిన సంప్రదింపులందు భారత యూనియన్‌లో అంతర్భాగంగా నాగా భూమిని గుర్తించి ఎట్టి ప్రతిపాదనలయినా భారత ప్రభుత్వం సానుభూతితో ఆలోచించగలదనాగా ల్యాండుకు స్వతంత్ర ప్రతిపత్తిని ఇచ్చే ప్రసక్తేలేదని ప్రధాని శ్రీమతి గాంధి నాగా తిరుగుబాటు నాయకులకు స్పష్టము చేసిన పరిస్థితి ప్రతిగా పాత కులు ఎరుగుదురు. ఈపరిధిలోనే నాగా రహస్య ఉద్యమ నాయకులు ఈ సమావేశానికి ఏవయినా ప్రతిపాదనలు చేయాల్సి ఉంటుంది.

కొండ తెగల సభ విజ్ఞప్తి

ప్రశాంత వాతావరణములోనే నాగా సమస్యపై భారత ప్రభుత్వముతో సామరస్య పూర్వకమైన సర్దుబాట్లను చేసుకొనడము తగునని నాగా తిరుగుబాటు నాయకులకు ట్యూఎన్ సాంగ్‌లో జరిగిన కొండతెగల సభ వారు విజ్ఞప్తి చేశారు. మొన్నటివన్నా ఈ సభ జరిగింది దీనికి ఈ జిల్లాలోని అరు తెగల నాయకులు హాజరయినారు. ప్రశాంత వాతావరణ ఉద్యమ నాయకులు గూడా కొండరు హాజరయినారు. దీనిలో నాగా భూమి సమస్యా ట్యూఎన్ సాంగ్ వ్యవహారాల మంత్రి అకుమ్ ఇమ్‌లా. గు ప్రాంతీయ వాస్తవ ఉద్యమ నాయకుడు టోగ్గి చర్చి నాయకులు రెవరెండ్ లాంగ్లిబవో దాదాపు మూడువేల గ్రామస్థులు హాజరయినారు. ఈ సభ శాంతయుతంగా నాగా సమస్యకు భారత ప్రభుత్వంతో తుది పరిష్కారాన్ని సాధించాలని కోరింది.

శాంతి ప్రయోజనాలకే రోదసీ విజ్ఞానం

అమెరికా, రష్యాలు ప్రతిపాదించనందుకు భారత ప్రతినిధి నిరసన

న్యూఢిల్లీ, జులై 31

రోదసీ విజ్ఞానముపై అన్యరాజ్యసమితి లీగల్ కమిటీ చర్చించిన సందర్భములో, చంద్రుడు, కక్షులలోనే కాక, రోదసీ వాతావరణ శాంతియుత కార్యాలకే వినియోగించాలని భారత దేశము ప్రతిపాదించింది.

ఒప్పందపరిశీలనకు అంగీకరించినదే అయితే ఒప్పందములో శాంతి ఉద్దేశ్యం చేర్చడం తమకు సంతృప్తి కలిగించదని భారత ప్రతినిధి శ్రీ కృష్ణారావు అన్నారు.

ఇదివరలో జరిగిన ఈ సమావేశంలో అమెరికా, రష్యాల ప్రతిపాదనలు చర్చించారు

గోదావరి వరదనీటి మట్టం తగ్గుదల

రాజమండ్రి, జులై 31

గోదావరిలో వరదనీటి మట్టం తగ్గుతున్నది. ధవళేశ్వరం ఆనకట్టవద్ద గోదావరి నీటిమట్టం 9.8 అడుగులు ఉన్నది. ఇది నిన్నటికన్నా ఒకఅడుగు పడుపుతగ్గుతూ తక్కువ. గోదావరి బిడ్డివద్ద నీటిమట్టం నేడు 5.8 అడుగులు ఉన్నది.

ANNOUNCEMENT

Due to Devaluation, the Newspaper Industry is facing a serious crisis owing to higher cost of imported materials. To reduce the adverse effect on the Newspaper, it has been decided by the Board of Directors that a SURCHARGE of 10% be levied on all types of advertisements Published in Golkonda Patrika on and from 1st August 1966. All Advertisers are therefore requested to note the levey of SURCHARGE effective from 1st August 1966 and Co-operate with the management at this critical time.

General Manager.

విద్యుత్కాంతిమీద అమెరికాదాడులు ఆపాలి

శాంతిసాధనకు అది తొలిచర్య కావాలని శ్రీ కామరాజు

మాస్కో, జులై 31

వియత్నాం సమస్యా పరిష్కారానికి తొలిచర్యగా అమెరికా విమానదాడులు ఆపాలని కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ అన్నారు

సోవియట్ పార్లమెంటరీ గ్రూప్ తమ గౌరవార్థం ఇచ్చిన విందులో ప్రసంగిస్తూ శ్రీ కామరాజ్ ఈవిషయాన్ని చెప్పారు.

వియత్నాం యుద్ధం విస్తరించకుండా చూడాలని శ్రీ కామరాజ్ అన్నారు.

వియత్నాం యుద్ధం విస్తరించే ప్రమాదం

ఉధృతంగా ఆందోళన

న్యూయార్క్, జులై 31

న్యూయార్క్ నగరాలలో వైతరిగా తెలుసు ఇన్నాళ్ళ తర్వాత ఇక భవిష్యత్తులో నిరసనలు యుద్ధ ఘోరపరిణామాలకు దారితీసే ప్రమాదముందని నిన్న ఇక్కడ ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉథాంటు ప్రకటించారు.

ఉథాంటు విస్తృతిపరుకు మాస్కోలో పర్యటించి తిరిగి న్యూయార్కు వెళ్ళిపోతున్నారు.

రష్యా ఉత్తర వియత్నాంకు అన్ని విధాల సహాయము అందించగలదని ప్రకటించిన తర్వాత ఉథాంటుకు సోవియట్ జాయదుల సృష్టీకరణలో రాలోయే ప్రమాదము అవగతమైనది.

ఆయన నిన్న సాయంత్రం న్యూయార్క్‌లో అగినప్పుడు ఈ ప్రమాదాన్ని సూచించారు కాని వివరాలు వెల్లడించలేదు.

రష్యా ఉత్తర వియత్నాంకు అన్ని విధాల సహాయము అందించగలదని ప్రకటించిన తర్వాత ఉథాంటుకు సోవియట్ జాయదుల సృష్టీకరణలో రాలోయే ప్రమాదము అవగతమైనది.

ఆయన నిన్న సాయంత్రం న్యూయార్క్‌లో అగినప్పుడు ఈ ప్రమాదాన్ని సూచించారు కాని వివరాలు వెల్లడించలేదు.

అర్జెంటీనా యూనివర్సిటీలో విద్యార్థులతో పోలీసుల పోరాటం

బ్యూనస్ ఏర్స్, జులై 31

అర్జెంటీనా యూనివర్సిటీలో గత రాత్రి విద్యార్థులు, ప్రొఫెసర్లు యూనివర్సిటీ ఆవరణలో అక్రమంగా పనిచేశారు. వారిని తరగొట్టడానికి పోలీసులు లాఠీచార్జిజరిపి అశ్రువాయువు ప్రయోగించారు. 88మంది విద్యార్థులు, 17మంది పోలీసులు గాయపడ్డారు.

ఈయూనివర్సిటీని విద్యామంత్రిత్వశాఖ అధికారంలోకి తీసుకొస్తూ అర్జెంటీనా ప్రెసిడెంట్ ఒక డిక్రీ జారీచేశారు. దీనికి వ్యతిరేకంగా నిరసనగా విద్యార్థులు ప్రొఫెసర్లు విశ్వవిద్యాలయ స్వతంత్ర ప్రతిపత్తికోసం ఆందోళనచేస్తున్నారు.

పోలీసులు నిన్నరాత్రి ఈసందర్భములో 150మందిని అరెస్టుచేశారు.

ఉర్దూ పరిశ్రమపై కంట్రోళ్ల రద్దు నమస్య

పరిశీలించ వలసి ఉన్నదని ఉక్కు మంత్రి సూచన

న్యూఢిల్లీ, జులై 31

వినియోగదారులకు అసౌకర్యంలు గకుండా పరిస్థితిలో ఉక్కు పరిశ్రమ మీది కంట్రోళ్ళను తొలగిస్తూ వస్తి ఉక్కుశాఖ మంత్రి శ్రీ టి.ఎన్. సింగ్ అన్నారు.

ఉక్కు సలహాసంఘ సమావేశంలో ప్రసంగిస్తూ కంట్రోళ్లు తొలగించ వలసిన విషయాన్ని పరిశీలించవలసి ఉన్నదని తెలిపారు.

ప్లానింగ్ కమిషన్‌ను రద్దుచేయాలి

దేశ ఆర్థికస్థితి చక్కబడుచుకొని జనసంఘము సూచనలు

న్యూఢిల్లీ, జులై 31

మన ఆర్థిక ప్లానింగ్ విధానాలలో విప్లవాత్మకమైన మార్పును తీసుకొని రావడానికి తొమ్మిది అంశాల కార్యక్రమాన్ని ప్రతిపాదిస్తూ జనసంఘము ప్లానింగ్ కమిషన్‌ను రద్దు చేయాలని కోరింది.

విదేశీ ఆర్థిక సహాయాన్ని మానాలని ఆహార మండలాలను రద్దు చేయాలని సమాజాభివృద్ధి పథకాలను భారత సేవక సమాజాన్ని రద్దు చేయాలని కూడా జనసంఘము కోరుతున్నది. జనసంఘ ప్రధాన కార్యదర్శి దీన్‌దయాళ్ ఉపాధ్యాయ విలేకరులకు ఈ సమాచారాన్ని తెలిపారు. హింసా చర్యలు, దహనాలు, దోపిడీలకు దిగకుండా ప్రజా దోళనలను సాగించడానికి ఒక నియమావళిని సిద్ధ చేసుకొనడం మంచిదని కూడా వీరు రాజకీయ పార్టీలకు సలహా ఇచ్చారు. ప్రభుత్వ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా జనసమీకరణ త్వరలో దేశవ్యాప్తంగా శాంతియుత చట్టబద్ధముగా ఆందోళనను ప్రారంభిస్తగలని తెలిపారు.

ఉర్దూ పరిశ్రమపై కంట్రోళ్ల రద్దు నమస్య

పరిశీలించ వలసి ఉన్నదని ఉక్కు మంత్రి సూచన

న్యూఢిల్లీ, జులై 31

వినియోగదారులకు అసౌకర్యంలు గకుండా పరిస్థితిలో ఉక్కు పరిశ్రమ మీది కంట్రోళ్ళను తొలగిస్తూ వస్తి ఉక్కుశాఖ మంత్రి శ్రీ టి.ఎన్. సింగ్ అన్నారు.

ఉక్కు సలహాసంఘ సమావేశంలో ప్రసంగిస్తూ కంట్రోళ్లు తొలగించ వలసిన విషయాన్ని పరిశీలించవలసి ఉన్నదని తెలిపారు.

ముఖ్య ప్రకటన

రూపాయి విలువ తగ్గింపు వలన విదేశములనుండి దిగుమతి అయ్యే వస్తువుల ధరలు చాలా పెరిగినందున పత్రికలకు అధిక ఖర్చు ఏర్పడినది దీనిని కొంతవరకు సర్దుబాటు చేసుకొనుటకై మా పత్రికలో ప్రకటింపబడు ప్రకటనలపై

1966 ఆగస్టు 1వ తేదీనుండి

10% సర్‌ఛార్జి విధించుటకు

మా డైరెక్టర్లు నిర్ణయించినారు గనుక 1-8-1966వ తేదీనుండి వెలువడు ప్రకటనల ఛార్జీపై సదరు సర్‌ఛార్జి విధించబడగలదని ఇందుమూలముగా ప్రకటన కర్తలందరికి తెలియపర్చడమైనది గనుక ప్రకటన కర్తలందరు ఈ సర్‌ఛార్జి గమనించి మాతో ఏకీభవించి మాకు తోడ్పడగలరని ఆశించుచున్నాము.

జనరల్ మేనేజర్.

సిగరెట్లు కాల్చేవారికి సూచన

నష్టంకంటే ఎక్కువ కాల్చవద్దని హెచ్చరిక

హామ్‌బర్గు, జులై 31

పొగ త్రాగటానికి పుట్టుకరువు ఏర్పడటానికి సంబంధమున్నదా అనే విషయంపై జర్మనీలో పరిశోధన జరుగుతున్నది. సిగరెట్లు కాల్చే యంత్రాలు తుదిపరిశోధనలో ప్రముఖమైన పాత్రను వహించుతున్నాయి. సిగరెట్‌ను చివరి వరకూ కాల్చటంవల్ల ఆరోగ్యం భంగపడుతుందని సగము కాల్చివేయటంవలన అపాయము లేదేమోనని శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు.

అందుకే సిగరెట్ పూర్తిగా కాల్చవద్దని డాక్టర్ డాన్‌టెన్‌విల్ హెచ్చరిస్తూ ఈ విషయంలో అమెరికన్‌లను అనుసరించటం ఉత్తమమని సూచిస్తున్నాడు. అమెరికన్‌లు సిగరెట్ పూర్తిగా కాల్చరు. సగముకాల్చి విసిరి పారేస్తారు. (యు.పి.ఎస్.)

ప్రొ. విస్సాఅప్పారావు కాలధర్మం

హైదరాబాదు, జులై 31

ప్రఖ్యాత సంగీత శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ విస్సా అప్పారావు నిన్న సాయంత్రం ఇక్కడ కాలధర్మం చెందారు. ఈయన వయస్సు 84 సంవత్సరాలు.

సంగీతం పై, విజ్ఞానం పై ప్రొఫెసర్ అప్పారావు పెక్కు గ్రంథాలు రచించారు. ఆలిండియా రేడియో సంగీత విభాగానికి చెందిన కేంద్ర పలహారుల సంఘంలో కొంతకాలం సభ్యులుగా వున్నారు. వీరి రచనల్లో శ్రేయస్యే పదాలు, వ్యాకరణ కీర్తనలు (జ్ఞాన్యాన సహితం) కూడా వున్నాయి.

కూచిపూడి నాట్యం పునరుద్ధరణకై ఎంతో కృషిచేశారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం అర్బన్ అడ్ వైస్ కళాశాల మాజీ ప్రిన్సిపాలు ప్రొఫెసర్ అప్పారావు

ఢిల్లీలో స్వాతంత్ర్య దినోత్సవాలు

న్యూఢిల్లీ, జులై 31

ఢిల్లీలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవాల కార్యక్రమములో ఎర్రకోటలో జాతీయ పతాకావిష్కరణ జరిగి ప్రధానమైంది.

పతాకావిష్కరణ తదనంతరము ప్రధాన మంత్రి ప్రసంగము, ఆ తరువాత జాతీయ గీతాలాపన ఉంటుంది. అంతకుముందు సాయుధ దళాలు, పోలీసులు ప్రధాన మంత్రికి సమష్టిగా గార్డు ఆఫ్ ఆనర్ సమర్పిస్తారు.

రాష్ట్రపతి భవన్ వద్ద విందు జరుగుతుంది.

ఆగస్టు 15వ తేదీన దేశమంతటా పండుగ ప్రకటి చబడుతుంది.

స్వాతంత్ర్య దినోత్సవాల సందర్భములో సైనిక విన్యాసము ఢిల్లీలో ప్రభుత్వ భవనాలను విద్యుద్దీపాలతో అలంకరించడము జరగదు. అయితే రాష్ట్రప్రభుత్వాలు కేంద్ర పాలిత ప్రాంతాలు విన్యాసాలను యేర్పాటు చేసుకోవచ్చును.



న్యాయశాఖామంత్రి శ్రీ పి.వి. నరసింహారావు జులై 25న రాజమండ్రి సెంట్రల్ జైలును ఒక విజిటింగ్ పెర్సన్ యూనిట్‌ను ప్రారంభోత్సవము చేశారు. ప్రొబేషన్ డైరెక్టరు శ్రీ ఆర్.వి.కృష్ణారావు అధ్యక్షతవహించారు.

ద్రవ్యోల్బణ నిరోధానికి బ్రిటన్‌లో కొత్తపట్టు

లండన్, జులై 31

ఆ లావతిడి వచ్చిరావటికి ఉత్పత్తిదారులూ, ఆదాయాల విభాగానికి పటిష్ఠపరిచి ప్రత్యేకాధికారాలను సంక్రమింపజేసుటకే ఉద్దేశాన్ని బిటిష్ ప్రభుత్వం వదులుకోవలేదు.

ప్రత్యేక సందర్భాలలో ధరలూ, ఆదాయాల పెరుగుదలను నాలుగు నెలలవరకూ నిలిపివేసే అధికారమిచ్చే బిల్లును ప్రభుత్వం ప్రవేశపెట్టనది. ద్రవ్యోల్బణధోరణులను నివారించే యత్నమిది.

కార్మికసంఘాలూ యజమానులూ స్వచ్ఛగా సంప్రదింపులు జరుపుకునే పవిత్రమైన పద్ధతిలోనూ, సమంజసమని తమకు తోచినట్టు వేతనాల ధరలను కంపెనీలు నిర్ణయించే పేత్రంలోనూ ప్రభుత్వం యీవిధంగా కలిపించుకొనడం ముందెన్నడూ జరిగి ఉండలేదు. సరికొత్త తీరులో బిటన్‌లో రూపొందించుతున్న ధరలూ ఆదాయాల విధానంలో ఇటీవల జరిగిన పర్యాటు ఇది. అదగా ప్రాయికంగా పూర్తి ఉద్యోగ సౌకర్యాలూ, వస్తువులకు అధికాధిక గిరాకీకంటే అధికోత్పత్తిలో అధికాధిక వేతనాలను అధికాధిక ప్రయోజనాలకు ఉపయోగించుకొనవద్దని వాణిజ్య సంస్థలకు, కార్మిక సంఘాలకూ ఈ విధానం విజ్ఞప్తి చేస్తున్నది.

ధరలను స్థిరీకరించడం పోనీ పరిశ్రమలలో బిటన్ పోటీ చేయటానికి దేశాలలో ధరలకంటే ఎక్కువ కాకుండా ఉంచేట్టు చేయడం జరుగుతుంది. అధికోత్పత్తి సాధించుటకు విలువైన వేతనాల పెరుగుదలను ఏవిధ దశలకు జ్యాపించడం ఇదుకు సంకల్పించిన ఉపాయం.

ఈవిధానం వివిధవర్గాలలో అమలు జరుగుతుంది. ఆచరణలో యీవిధానానికి కట్టుబడి ఉంటామని యజమానులూ, వర్తకులూ కిందటి సంవత్సరం ప్రభుత్వానికి జ్ఞాపకం చేయడం ఇదే మొదటిసారి. దైనందిన అమలుపరచటంలో యీవిధానానికి కట్టుబడి పుంజేట్టు తమ సహచరులను ప్రోత్సహించడానికి యజమానులూ, వర్తకులూ, ప్రభుత్వమూ కృషిచేశారు. ఇంకా చేస్తున్నారు. ఈవిధానాన్ని కించపరిచేట్టు కనిపించేవేతనాల పెరుగుదల, ధరల పెరుగుదల సందర్భాలను దర్యాప్తుచేసే ధరలూ ఆదాయాల మండలి ఏర్పాటైనది. అంతేకాదు, ఆ దాయాల విధానదృష్ట్యా వేతనాల సమస్యను ప్రభుత్వం పరిశీలించవలసిరావడమే అధికంగా యీ సమస్య పరిశీలించే పద్ధతిని ప్రభుత్వమూ చవిచూచింది. ప్రకారం కేడ్స్ యూనియన్ కాంగ్రెసు రూపొందించినది.

కొత్త అధికారాలు

పలువిధాల యీయేర్పాట్లను పటిష్ఠం చేస్తుంది కొత్త బిల్లు. కొత్త అధికారాలు ఈబిల్లు ప్రకారం ప్రభుత్వానికి లభించుతవి. ఈబిల్లు నిబంధనలు అమలులోకివస్తే 1. వేతనాలను లేదా ధరలను పెంచదలచితే, వాటి అమలులోకి తీసుకురాకముందే ప్రభుత్వానికి అనంగతిని తెలియజేయవలసి ఉంటుంది. 2 ఆతరువాత వాటిలో వేటినైనా నిలిపివేయాలూ-ఆదాయాల మండలికి నివేదించే పక్షంలో పెరుగుదల అమలులోకి రాకుండా మరో మూడు నెలలవరకూ లేదామండలి తన నివేదికను పంపించేవరకూ ఆగిపోతుంది. 3. పెరుగుదల చాలా ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం అభిప్రాయపడితే పక్షంలో మండలి సిఫార్సులకనుగుణంగా పెరుగుదల ప్రతిపాదనలను సవరించే సంగతిని ఆయా సంస్థలతో లేదా కార్మిక సంఘాలతో ప్రభుత్వం చర్చించవలసి వుంటుంది. అయితే తన అభిప్రాయాలను యజమానుల మీదగానీ వర్తకుల మీదగానీ రుద్దే అధికారం ప్రభుత్వానికి ఉండదు. పెరుగుదలను అమలు జరవద్దని ఆదేశించే ఉత్తరవులను తిప్పంపించేటానికి శక్తి ప్రభుత్వానికి ఉంటుంది.

అయిష్టగానే కంపెనీ డివిడెండ్ల పెరుగుదల విషయంలో కొన్ని సౌకర్యాలను ప్రభుత్వం యీ బిల్లులో పొందుపరచినది. లాభాలనేవి సంస్థ సామర్థ్యానికి మాచక. కనుక పైన వివరించిన పెరుగుదల ప్రమాణం నిబంధన కెంపెనీ డివిడెండ్లు పెరుగుదలకు వర్తించదు. డివిడెండ్లు చాలా పెంగి ధరలు అధికాధికంగా పెరిగినపని ఒకదమైతే అడిష్యా పన్నులను ఎక్కువ చేస్తారు.

ప్రత్యేక సందర్భాలను ఎప్పుడూ పరిశీలించుతూంటే అధికారం ధరలూ ఆదాయాల మండలి ఈబిల్లు ఇస్తున్నది పిటర్సింటినిబట్టి బిటిష్ ఆర్థిక వ్యవస్థ

భారతీయ వార్తా చిత్రం

ఈనెల 29వ తేదీన దేశవ్యాప్తముగా విడుదల కానున్న భారతీయ వార్తా చిత్రములో కాశ్మీరులో బాగాల్యునసాగర్ ప్రొజెక్టు పని లో నిమగ్నులై ఉన్న ఉద్యోగులు ప్రసంగాలలో కొన్ని భాగాలు వస్తాయి. ప్రధాన మంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి, ప్రజాపనుల మంత్రి శ్రీ జగజీవన్ రామ్ ప్రసంగాలు కొనసాగినదని తెలుసు కొని మారక్‌ఘుతో పని చేస్తున్న విభాగముందు గౌరవప్రదంగా తలవంచాలి.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నీటి విడుదలకు సిద్ధం

హైదరాబాదు, జులై 31

140 కోట్ల వ్యయంతో కారిఎత్తున కృష్ణానదిపై నిర్మించబడిన బహుళార్థ సాధక నాగార్జునసాగర్ ప్రాజెక్టు వినియోగానికి సిద్ధంగావుంది. ప్రాజెక్టులో ఒక భాగాన నీరు విడుదల ప్రారంభోత్సవానికై ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని అహ్వానించడానికి ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఆగస్టు 28న ఢిల్లీ వెళ్తారు.

ప్రధాని శ్రీ నెహ్రూ ఈ ప్రాజెక్టుకు 1955 డిసెంబరులో శంకుస్థాపన చేశారు.

ఆగస్టు 4న పరీక్షకై ప్రాజెక్టు నుండి కుడి, ఎడమ కాల్వల్లోకి నీరు విడుదలచేస్తారు. 470 అడుగుల ఎత్తున వున్న ఈ జలవిద్యుత్కర మానవ నిర్మిత ప్రాజెక్టు ప్రపంచంలోని పెద్ద ప్రాజెక్టులలో మూడవది. కుడి, ఎడమ కాల్వలు క్రమంగా 56,75 మైళ్ళపొడవుంటాయి

ప్రస్తుతం నీరు మళ్ళించిన వెంటనే 5 లక్షల ఎకరాలకు పైగా భూమి సాగులోకి వస్తుంది. డామ్ 610 అడుగుల ఎత్తుకురాగానే అంచనా ప్రకారం 28.14 లక్షల ఎకరాల భూమి సాగులోకి వస్తుంది

సికింద్రాబాదుకు కొత్త తపాలా విభాగం

హైదరాబాద్, జులై 31

సికింద్రాబాదుకు ఒకకొత్త తపాలా విభాగాన్ని భారత ప్రభుత్వము మంజూరు చేసింది. పైనికి సిబ్బంది అవసరాలు తీర్చడానికి తంతి తపాలా సౌకర్యాలను మెరుగు పరచడముతో పాటు ప్రజలకూ, వర్తకుల వారికీ వ్యాపార వర్గాలకూ మధ్య అనుసంధానము సాధించడానికిగాను ఈకొత్త డివిజన్ ఏర్పాటవుతున్నది. సికింద్రాబాదు జాంబాజార్, మ్యూజియం రోడ్, చిక్కడపల్లి, యూనివర్సిటీ ప్రాంతాలూ ఘట్కేసర్, ఫర్గి, విజయవాడు, కాందూరు, మేడ్చల్ జాలూజాలూ ఈ కొత్త తపాలా విభాగము కిందకు వస్తాయి. ఈకొత్త డివిజన్‌కు చెందిన పోస్టాఫీసుల మూసరింపెండెంట్ కార్యాలయము, ప్రధానికి, హైదరాబాదు మలక్‌పేటలోని హైదరాబాద్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ కార్యాలయ భవనము లోనే ఉంటుంది. సికింద్రాబాద్ పోస్టల్ డివిజన్‌కి, శ్రీ టి. కె. వి. కాశాచారి, సూపరింటెండెంట్‌గా పదవి స్వీకరించారు.

మృదానులో అంధులకు ప్రాథమిక శిక్షణ

2.5 లక్షల రూపాయల అమెరికన్ విరాళం

మద్రాసు, జులై 31

అమెరికా ప్రభుత్వం మంజూరుచేసిన 2,54 640 రూపాయల విరాళంతో పూందమల్లి (పూనమల్లి)లోని అంధుల ప్రభుత్వ పాఠశాలలో గుడ్డివారికి పనులనేర్పే శిక్షణ కార్యక్రమము ఒకటి ఏర్పాటు చేస్తారు.

దక్షిణ భారతదేశంలోని అమెరికన్ కాన్సుల్-జనరల్ డా॥ ఆల్బర్టు బి ఫ్రాంక్లిన్ ఈ విరాళంలో మొదటి కిస్తా 109,880 రూపాయలచెక్కును మద్రాసు ప్రభుత్వ సెక్రటరీ ఎడ్యుకేషనల్ డైరెక్టరు ఎం.డి. పాల్‌కి అంధుల పాఠశాల ప్రిన్సిపాల్ బి.వి. నందగోపాల్‌కు అందజేశారు.

శ్రీ నందగోపాల్ ఈకార్యక్రమం ముఖ్య ఇన్వెస్టిగేటరుగా పనిచేస్తారు. ఈకార్యక్రమ నిర్వహణలో అమెరికా ప్రభుత్వ వస్తు పురవాహన శిల్పశాస్త్రాలయంవారి సహకారం ఈయనకి లభిస్తుంది.

పూందమల్లి కార్యక్రమం పరంగా ఒక టైపింగ్ వర్క్‌షాపు 80 మంది విద్యార్థులు, అధ్యాపకులకు పరిపోయే ఒక వోకేషనల్ ఏర్పాటు చేస్తారు.

ఈ వర్క్‌షాప్ లేపలు ప్రింటింగ్ ప్రెస్సులు, కూర్పు, ప్యాకింగ్ వగయిరా అనేక పనులలో గుడ్డివారికి శిక్షణ ఇస్తారు ఏయేఅంశాలలో శిక్షణ ఇవ్వాలి అనే విషయం నిర్ణయించే వారితో మద్రాసు పారిశ్రామికవాడలోని పారిశ్రామికులుకూడా ఉండారు. శిక్షణపొందిన అంధుల ఉద్యోగుల కల్పనకు ఇది అవసరం.

ఇంతవరకు అంధుల వృత్తులు చాలా పరిమితమైనట్టివి సాధారణముగా బుట్ట అల్లికం, వడగం, సంగీతము వంటి వాటికి మాత్రమే గుడ్డివారు పనికి వస్తున్నారు.

పూందమల్లిలోని అంధుల పాఠశాల 1930లో స్థాపించబడింది. ఇప్పుడు ఆ పాఠశాలలో 800 మంది బాలాంధ బాల బాలికలు చదువుకొంటున్నారు. ఆ పాఠశాలలో ఎస్.ఎస్.ఎల్.సి వరకూ చదువుకోవచ్చు. ఆ పాఠశాలలోనే పారిశ్రామిక విభాగములో అంధులకు వేమ్ముల్లకం, వేణుగాన నేర్పుతారు.

ఎలాంటి పరిశ్రమలలో అంధులకు పనికివచ్చే పనులుంటాయో ఏయే విషయాలలో అంధులు నైపుణ్యం చూపగలరో పరిశీలన జరుగుతున్నది ఆయా వృత్తులకు తగిన పనులేవో నిర్ణయించటానికి కూడా ఈ పరిశీలనలో ఒక్కొక్కరిని పరీక్షించటం జరుగుతుంది. శారీరకంగా, మానసికంగా, సాంఘిక పరిస్థితులదృష్ట్యా, చదువులదృష్ట్యా జరిగే ఇట్టి పరీక్షల ద్వారా వస్తుల శక్తి సామర్థ్యాలు వ్యక్తంకాగలవు. ఆయావ్యక్తులకు సరిపోయే వృత్తులను నిర్ణయించవచ్చు. ఇప్పుడు ప్రారంభించబోయే కొత్త శిక్షణ కార్యక్రమం పరంగా ఈ పరిశీలనలు జరుపుతారు.

స్థలం కొత్త ధోరణి! అస్కారం కల్పించారని తెలుస్తున్నది.

ఈబిల్లు ప్రజాప్రతినిధులకు ముందు రోజు శ్రీ ఫ్రాంక్ కజిన్స్ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆదాయాల విధానానికి, ఈబిల్లుకూ జరుపూర్తిగా వ్యతిరేకినని శ్రీ ఫ్రాంక్ కజిన్స్ విశదంచేశారు. ఈవిధంగా వేతనాలను స్తంభింపజేసే యత్నం జరుగరాదని, అధికోత్పత్తిని సాధించడమే పరిష్కారమని అభిప్రాయపడినారు.

కానీ, ప్రస్తుత బిటిష్ ఆర్థిక వ్యవస్థలో ఆదాయాల విధానమూ, కొంత నిగ్రహమూ అవసరమని ప్రభుత్వమే కాక యజమానులలో ఎక్కువమంది, కార్మిక సంఘాలూ కూడా గుర్తించినవి.

లేఖావళి:

ఎండమావుల వంటిది ఎంప్లాయిమెంటు ఆఫీసు

అయ్యా!

నేను ఎంప్లాయిమెంటులో తెలుగు టైపిస్ట్‌పదవికోరకై తేది 27.8.64న పేరు నమోదు చేయించితిని. నేటికి దాదాపు రెండు వత్సరములుగడచెను. ఇప్పటివరకు ప్రభుత్వమెట్టి పనీ చూపించలేదు.

గత వత్సరము తేది 7-8-65న డి.ఇ. హైదరాబాదు సిటీ ఆఫీసులో ఇంటర్వ్యూ జరిగినది నన్ను మరచిపోగా నేను వెళ్ళి శ్రీ అర్జునదాసుగారిని కలుసుకొని ఎంప్లాయిమెంటు నుండి 11.8.65న విజ్ఞాపనాధికారి దగ్గరకుపోయితిని. అదట 25-8-65 అప్లికేషన్ తీసుకొనిరి. ఇప్పటికుద్యోగమేలేదు.

ఈ సంవత్సరం నిజాంబాద్ డి.ఇ. ఆఫీసులో 21.6.66 ఇంటర్వ్యూ జరిపిరి. యథా ప్రకారముగా ఎంప్లాయిమెంటు రిజిస్టరు మరచిపోయిరి మూడు నెలల కొకపర్యాయము పోస్టుద్వారా క్షేమసమాచారములు తెలుపుచున్నాను. ఇతడప మర్థపరిపాలనగలంపీరుపై శ్రద్ధచూపువారిలేరని కడు విచారపడుచున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుఉపాధ్యాయుల కొరత కలదని రేడియోద్వారా ప్రతిరోజూ ప్రకటనలు జరుగుచునే యున్నది. విచారించి చూడగా అంధగొడిదనమునకు ఉద్యోగములకు లంకె కట్టియున్నదని సందేహము లేకుండా తెలియుచున్నది.

ఇట్లు

ఉద్యోగాభిలాషి

హైదరాబాదు

ప్రకాశ్‌నగర్‌లో డ్రైనేజీ దుస్థితి

అయ్యా!

ఆంధ్రరాజధానియైన హైదరాబాద్ సికింద్రాబాదు జంట నగరాలలో 94 మున్సిపల్ నియోజక వర్గాలున్నవి. అందులో ఆగాపురా నియోజక వర్గ మొకటి. కేవలం ఆగాపురా నియోజకవర్గం మిలిగిన నియోజక వర్గాలకంటే వెనుకబడినదనటలో సందేహమేమీలేదు ఈ నియోజక వర్గములో వాలుగయిదు అసీలులకలవు. అందులో "ఆగాపురా ధోబీగల్లీ" ఒకటి. ఇచ్చటనే అసీలిదాసులయిన ఒక డెయిరీఫామ్ వసకగలదు దానిని ఒర్గించి దాదాపు 10సంవత్సరాల కాలమౌతున్నది. దాని దానిని ఇంతవరకు మున్సిపల్ అధికారులు పరిశీలించి చూడలేదు. మున్సిపల్ అధికారులకు శ్రద్ధవలనవే ప్రస్తుతం కూడా చాలాహీనపరిస్థితిలో తయారయినది. కొద్దిరోజులలోవర్షాలు బాగా కురియబోతున్నవి. అప్పుడు కూడా అలాగేయున్న స్థానిక నివాసులకు వారా రోగాలు ఉద్భవించే అవకాశాలున్నవి. మరియు డెయినేజీకు వెళ్ళే మార్గంలో పాహాబాద్ రాళ్ళు పరచబడినవి. ఇచ్చటివారి మెత్తని పట్టితో యుండుటచేత వారి అంకయు ఎత్తుల్లముగా తయారయినది. కాబట్టి ఈ వారికుడా ఎవరయినా సైకిలు కొంచెం వేగంగా నడిపిన చాలు వాడు చక్కగా స్పర్శకోల్పోక పరకాలికి వెళ్లవల్సిందే కాని మరో మార్గమేమీ లేదు. కనుక కార్యకర్తగల మున్సిపల్ అధికారులు పరిశీలించి తగినపని పనులు ఏర్పాటు చేయగలరని కోరుచున్నాము

ఇట్లు

మెట్టు వేంకటమార్

గగనపుత

హైదరాబాద్

తుంగభద్ర ఎగువ కాల్వలోకి నీరు మళ్ళింపు

హైదరాబాదు, జులై 31

నీటి పథకంగా, ఉపయోగకరంగా వినియోగించుకోవాలని తుంగభద్ర హైలెవెల్ కాల్వలోకి నీరు విడుదల చేస్తున్న సందర్భంలో రైతులను ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి కోరారు.

తుంగభద్ర హైలెవెల్ కెనాల్ నిర్మాణం ప్రథమభాగం పూర్తియై తుంగభద్ర నీరు కాలువలోకి జులై 27 ఉదయం విడుదలచేసిన సందర్భంలో ముఖ్యమంత్రి కుళ సందేశం పంపారు.

"ఈ కాలువవల్ల ఆంధ్ర ప్రాంతంలో 1,19,000 ఎకరాలు సాగులోనికి వస్తాయి. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న రాయలసీమ జనప్రజానికి ఇది వరప్రసాదంలాంటిది".

రాష్ట్రసాంఘిక సంక్షేమ సలహా సంఘము ఆంధ్రప్రదేశ్

8-6-424 హిమాయత్‌నగరు హైదరాబాద్

స్వచ్ఛంద సంక్షేమ సంస్థలకు ధనసహాయము

ఈ క్రింద పేర్కొనబడిన సంక్షేమ కార్యక్రమములు నిర్వహించు స్వచ్ఛంద సంస్థలు ధనసహాయమునకు దరఖాస్తులు పెట్టుకొనవచ్చును (1) స్త్రీలు (2) పిల్లలు (3) బీదలు (4) శారీరకంగా లోపముగలవారు (5) ముసలివారు (6) అనాథలు (7) అనాథలు (8) విద్యార్థులు కాని యువకులకు సంక్షేమ కార్యక్రమములు (9) అనాథాశ్రమములు సలహాలు.

I దరఖాస్తులు చేయు సంస్థ ఈ క్రింది నిబంధనల కనుగుణముగా నుండవలెను.

(1) రిజిస్టరై వుండవలెను లేదా ఏదైనా రిజిస్టరుసంస్థ యొక్క శాఖ వుండవలెను.

(2) నిబంధనావళి, దాని ప్రకారము ఏర్పరుపబడిన కార్యనిర్వాహక వర్గము కలిగి యుండవలెను

(3) గ్రంథులకై దరఖాస్తు పెట్టునాటికి కనీసము 3 సంవత్సరములు సాంఘిక సంక్షేమ కార్యక్రమములు నడపుచూ యుండి యుండవలెను,

(4) స్త్రీ శిశుసంక్షేమ సంస్థల కార్యనిర్వాహకవర్గములో తగినంతమంది స్త్రీలు సభ్యులుగా నుండవలెను.

(5) జాతీయులు, వర్గములు, మతములవారికి సంస్థయందు ప్రవేశ ముండవలెను.

(6) ప్రతి సంక్షేమ కార్యక్రమ నిర్వహణకు తగినంత శిక్షణ పొందిన ఉద్యోగి ఉండవలెను

(7) సంస్థ పేరిట ఏదో బ్యాంకులో గాని, తపాలా బ్యాంకులో గాని అకౌంటు వుండవలెను అకౌంటు యిద్దరు కార్యకర్తలచేత వ్యవహరించ బడవలెను.

8) సంస్థ ఆదాయవ్యయములు కార్యక్రమములు వివరముగా తెలుపుతూ లెక్కల పుస్తకములు, రిజిస్టరులు సవరముగా వ్రాయబడుండ వలెను.

( ) అర్థికముగా తగిన స్థోమతకలిగి యుండవలెను. గ్రాంటు కోరిన కార్యక్రమములను పూర్తిచేయుటకు తగిన మొత్తమును సేకరించగలిగి యుండవలెను.

(11) సహకారవిధానముపై తప్ప ఒక వ్యక్తి లేక క్రైస్తవులాభముకొరకై సంస్థను నడుపరాదు

(11) గ్రాంటుకోరిన కార్యక్రమమును ప్రారంభించుటకు తగిన వసతులు ద్రవ్యసంపత్తి ఉద్యోగులు అనుభవము కలిగియుండవలెను.

II. గ్రాంటు ఈ క్రింది అంశములకై యివ్వబడును

(1) ప్రస్తుత కార్యక్రమముల విస్తరణ కొరకు

(2) ప్రస్తుత కార్యక్రమముల అభివృద్ధికి

(3) లోగడ గ్రాంటుపొందిన కార్యక్రమముల పటిష్ఠత కొరకు

4) కొత్త సేవ కార్యక్రమముల నిర్వహణకు

కనీసము 5 సం. వయస్సుగల సంస్థలకు మాత్రమే 1. 4 అంశములక్రింద ధనసహాయము పొందు అర్హతగలదు.

III. గ్రాంటు మొత్తములు, నిబంధనలు

3 సంవత్సరములకు మించిన వయస్సుగల సంస్థలు ఒక సంవత్సరమునకు గ్రాంట్లకై (ఏప్రిల్ 1967 నుండి మార్చి 1968 వరకు) దరఖాస్తు చేయవచ్చును. సంస్థ ఏ కార్యక్రమముకొరకై దరఖాస్తుచేయునో ఆ కార్యక్రమము కూడా దరఖాస్తుచేయు కాలమునాటికి 3 సంవత్సరములుగా నిర్వహించ బడుతూ వుండవలెను. అయిదు లేక అంతకన్న ఎక్కువ వయస్సుగల సంస్థలు వాలుగు సంవత్సరములకు (ఏప్రిల్ 1967 నుండి మార్చి 1971 వరకు) ధన సహాయము పొందవచ్చును.

గ్రాంటు మొత్తములు, గ్రాంటు నిబంధనలు అయా సంస్థల వయస్సు, దరఖాస్తుచేయు కార్యక్రమము ఇదివరలో లోర్డుసుండి పొందిన గ్రాంటు వీ పై ఆధారపడి యుండును.

ఈ అంశములన్నియు వివరముగా తెలియచేయు పుస్తకము ఇ గ్లీషులో మా కార్యాలయములో లభించును. కోరిన వారికి పంపబడును

IV. దరఖాస్తుచేయు విధానము

దరఖాస్తులు నిర్ణీత ఫారముపైన పంపవలయును, ఇవి మా కార్యాలయమునకు ప్రధాన తెప్పించుకొనవచ్చును.

దరఖాస్తు ఫారములోని ప్రతి అంశము పూర్తిగా పరిశీలించి పూర్తిచేయవలెను. అందు సూచించబడిన కాగితములన్నియు దరఖాస్తుతో జతపరచవలెను. దానిలో ఏ ఒక్కటి సరిగా లేకున్నను దరఖాస్తు పరిశీలించబడదు.

దరఖాస్తు జతపరచవలసిన కాగితములన్నియు రెండేసి కాపీలు ఆగస్టు 31, 1966వ తేదీనాటికి మా కార్యాలయమునకు చేరునట్లు పంపవలెను.

(సం) వి. శ్యామలాదేవి

అధ్యక్షురాలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

వాణిజ్య పరిశ్రమల శాఖ (ఉద్యోగ పథకములు)

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్

దిగువ నుదాహరించిన పనులకు హైదరాబాద్, నిజాం దాబాద్ అంట నగరముల నివాసులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ కేంద్రానికి పథకం

పథకపు పేరు	సంఖ్య	వేతనపు స్కేలు మరియు మామూలు అలవెన్సులు
I. వైరింగ్ విభాగం:		
ఇన్‌స్ట్రక్టర్	2	125 - 200
అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్	2	80 - 150
II. ప్లంబింగ్ శాఖ:		
ఇన్‌స్ట్రక్టర్	2	125 - 200
అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్	2	80 - 150

దరఖాస్తుదారులు దిగువ యోగ్యతలు కలిగివుండాలి.

ఇన్‌స్ట్రక్టర్స్:

సాధారణ విద్యాయోగ్యతలు:

కనీసం: కొత్త 9 తరగతి ప్యాసు.

సాంకేతిక విద్యాయోగ్యతలు:

రెండు సంవత్సరాల అనుభవంతో పైన పేర్కొన్నట్టి వృత్తిలో అలిండియా గ్రేడ్ పరీక్షలో ప్యాసు లేదా సమానమైన అనుభవంగల వారికి ప్రాధాన్యం.

వయస్సు: 30 సం॥ లోపు.

అసిస్టెంట్ ఇన్‌స్ట్రక్టర్.

సాధారణ విద్యాయోగ్యతలు

కనీసం: కొత్త 9 తరగతి ప్యాసు

సాంకేతిక విద్యాయోగ్యతలు

ఒక సంవత్సరం అనుభవంతో పైన పేర్కొన్నట్టి వృత్తిలో అలిండియా గ్రేడ్ పరీక్షలో ప్యాసు.

వయస్సు: 30 సం॥ లోపు

దరఖాస్తులు దిగువ వివరించిన విధంగా చేసినవారికి 6 8 66 సా॥ 5-0 గం॥ లోపు అసిస్టెంట్ డైరెక్టర్ (ఉద్యోగ పథకములు) కార్యాలయం, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్‌కు అందజేయవలెను. నిర్ణీతదరఖాస్తుఫారములు లేవు

ఈ కార్యాలయ ప్రకటనలు తేదీ: 1-7.66 మరియు 4 7.66 ల ప్రకారం దరఖాస్తులు ఇవ్వకుండానే పంపియున్నట్టి వారు తిరిగి దరఖాస్తులు పంపవలసిన పనిలేదు

(ఎస్. అజ్మతుల్లా)

అసిస్టెంట్ డైరెక్టర్ (ఉద్యోగపథకములు)

హైదరాబాద్, సిటీసివిల్ కోర్టు, 4 వ అడిషనల్ జడ్జికోర్టులో

ఇ. పి. నెం. 85 ఆఫ్ 196

భారదా బ్యాంకింగ్ కంపెనీ లిమిటెడ్ .... డిక్రీహోల్డర్

మరియు

లవంగ్ లక్ష్మాజి మరణించియున్నాడు } జడ్జిమెంటు
వర్ ఎత్ ఆర్ ఎస్ గోపాల్ బాలయ్య .. } బాకీదార్లు
వర్. ఎస్ ఆర్ ఎస్ మరియు మరొకవ్యక్తి . }

